# పద్మా సుందర శోభన సేవా ట్రస్ట్

Regd. Book 4 / Vol. II / Dt. 15-1-2003

పడమటిపాలెం



లోకాః సమస్తాః సుఖినో భవన్తు

## పడమటిపాలెం - 522 256

H/o కోనేటిపురం, భట్టిప్రోలు మండలం, గుంటూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్, ఇండియా • ఫోన్ : 08648-276370

www.http : www.padamati.com/pssc

email : pssst@padamati.com


14-1-2003 న అద్దంకివారి పాలెంలో సేవాజ్యోతిని వెలిగించి ట్రస్ట్ కార్యక్రమాలను ప్రారంభించిన శ్రీ పడమటి నాగేంద్రరావు


14-1-2003 న ట్రస్ట్ ప్రథమ కార్యక్రమంలో అమెరికా ను
శ్రీ పడమటి శోభనకుమార్.

## పునాది :

కృష్ణాతీరంలో పడమటిపాలెం పదిపదుల ఇళ్ళున్న ఓ చిన్న గ్రామం. ఆ గ్రామవాసి కష్టజీవి పడమటి శోభనయ్య ఓ చిన్న రైతు. పరువు-ప్రతిష్టఆయన ప్రాణం. ఆయన సతీమణి సాధ్వి సుందరమ్మ మోర్ల వారి ఆడపడుచు. నిత్యం తాను నవ్వుతూ చతురోక్తులతో తన వారినందరినీ నవ్విస్తూ పల్లె పడతులతో ప్రాణంగా మెలిగే పడమటి శక్తి కేంద్రం సుందరమ్మ.

ఇరవయ్యో శతాబ్దపు ప్రథమపాదంలో ఈ పుణ్య దంపతులు సహజీవనం సాగించారు. వీరి వంశ వృక్షపరంపరే పడమటి నాగేంద్రరావు వారి కుమారుడు సుందరకుమార్ వారి కుమారుడు శోభనకుమార్. పుణ్య దంపతులైన శోభనయ్య సుందరమ్మల జ్ఞాపకార్థమే ఈ ట్రస్ట్ ఏర్పాటు.

## ప్రేరణ :

తాత శోభనయ్య ఎదలో ఒదిగి ఎదిగిన సుందరమ్మ సుందరరూపం సుందరకుమార్. సుందరకుమార్ విద్యార్థిగా శ్రద్ధగా చదివారు. గురువులను గౌరవించి గురువులను మించిన శిష్యునిగా ఎదిగారు. కష్టాలు, కన్నీళ్ళు కలకాలం నిలువవని ఋజువుచేశారు. పట్టుదలతో పనిచేసి ప్రగతిని సాధించి కలెక్టరయ్యారు. ఎన్నో జిల్లాలలో ఉన్నత పదవులలో పనిచేశారు. 1996లో అనంతపురం జిల్లా కలెక్టరుగా పనిచేస్తున్నప్పుడు పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్యసాయిబాబా ప్రేమకు పాత్రులయ్యారు.

భగవాన్ సత్యసాయి పరిచయం... శ్రీ సత్యసాయి ట్రస్ట్ నిర్వహిస్తున్న విద్యా, వైద్య, ధార్మిక సేవా కార్యక్రమాలకు ఉత్తేజితులై ముగ్ధులై ప్రేరణ పొందారు. దాని పర్యవసానమే పడమటి ట్రస్ట్ ఆవిర్భావం. ఇది పల్లె తల్లికి పూజ. నేల తల్లికి నీరాజనం. మట్టి వాసన తెలిసిన మనిషి ఆలపించే పడమటి సంధ్యారాగం.

## ప్రారంభం :

ట్రస్ట్ ఛైర్మన్ శ్రీ సుందరకుమార్ గారి జీవన సహచరిణి శ్రీమతి పద్మ గారు. ఈమె అద్దంకివారిపాలెం ఆడపడుచు. తాను పుట్టిన గడ్డపైనే


మెడికల్ క్యాంప్‌లో భాగంగా డా॥ రవి, డా॥





డి అద్దంకివారిపాలెం ప్రజలతో వీడియో ద్వారా మాట్లాడుతున్న
ార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రముఖులు



కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, వివిధ గ్రామాల ప్రజలు

14-1-2003న సంక్రాంతి పర్వదినాన ట్రస్ట్ ప్రథమ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ రోజున బడి పిల్లలకు ఉచితంగా రెండు జతల యూనిఫారములు, పేద ఆడపడుచులకు వంట గ్యాస్ పొయ్యిలు, వృద్ధులకు దుప్పట్లు, ఆ ప్రాంత ప్రజలకు వైద్య-ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆ రోజున శ్రీ పద్మ-సుందరకుమార్ దంపతుల ఏకైక పుత్రుడు చి॥ శోభన్ పుట్టిన రోజు కావడం వలన - అమెరికాలో నున్న శోభన్‌కుమార్ - అమెరికా నుండి అద్దంకివారిపాలెంకు వీడియో లింకు ఏర్పాటు చేసి మూడు గంటల సేపు సంభాషణ చేయడం జరిగింది. అనాటి ట్రస్ట్ కార్యక్రమాలు అందరి మన్ననలు పొందాయి.

## ప్రాధాన్యాలు :

ప్రధానంగా మూడు సేవా కార్యక్రమాలను ట్రస్ట్ చేపట్టింది. అవి :

1. గ్రామ ప్రాంత పాఠశాలలలో చదివే పేద విద్యార్థులకు స్కూలు యూనిఫారమ్‌లు అందజేయుట.

2. గ్రామాలలో పారిశుధ్యాన్ని పెంచుటకు ప్రేరణ కలిగించి పేదలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఆర్థిక సహకారాన్ని అందించుట.

3. గ్రామాలలో పేద కుటుంబాల గృహిణులు వంట గ్యాస్ వాడుటకు ప్రేరణ కలిగించి, గ్యాస్ కనెక్షన్స్ పొందుటకు ఆర్థిక సహకారము అందించుట.

## ప్రగతి :

ప్రథమ కార్యక్రమంగా .... 14-1-2003న సంక్రాంతి పర్వదినాన అమెరికాను అద్దంకివారిపాలెంతో అనుసంధానం చేసి శోభన్‌కుమార్‌తో మూడు గంటల సంభాషణ. అద్దంకివారిపాలెం హైస్కూలుకు ఇంటర్‌నెట్ కనెక్షన్‌తో కంప్యూటర్ బహూకరణ. అద్దంకివారి పాలెంలో జరిగిన ట్రస్ట్ ప్రారంభ కార్యక్రమంలో అద్దంకివారిపాలెం హైస్కూలులోని 211 మంది విద్యార్థులకు పడమటిపాలెం ఎలిమెంటరీ పాఠశాలలోని 41 మంది విద్యార్థులకు స్కూలు యూనిఫారమ్‌లు బహూకరణ.



పడమటిపాలెంలో వ్యక్తిగత మరుగుదొడ్లకు చెక్కు దారా





శ్రీ పడమటి సుందరకుమార్, శ్రీమతి పద్మలచే
మహిళలకు గ్యాస్ స్టౌల పంపిణీ



పాఠశాల విద్యార్థులకు ట్రస్ట్ ఛైర్మన్ శ్రీమతి పడమటి పద్మ
స్కూలు యూనిఫారమ్‌ల పంపిణీ

అద్దంకివారిపాలెం ఆడపడుచులు - 40 మందికి, పడమటిపాలెం ఆడపడుచులు - 28 మందికి గ్యాస్ కనెక్షన్ పంపిణీ.

16 మంది ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించి 1500 మంది ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి విరివిగా మందుల పంపిణీ చేయడం జరిగింది.

కృష్ణా జిల్లా రొయ్యూరుకు చెందిన - పడమటిపాలెం ఆడపడుచు శ్రీమతి లుక్కా మునినాగేశ్వరమ్మ 250 మంది వృద్ధులకు, ట్రస్ట్ కార్యక్రమంలో భాగంగా, ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు.

**ద్వితీయ కార్యక్రమం :**

12-10-2003 న గుడ్డికాయలంక గ్రామంలో సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో - గ్రామ పారిశుధ్య కార్యక్రమ నిమిత్తము - గుడ్డికాయలంకలోని 85 మందికి, పడమటిపాలెంలోని 26 మందికి, అద్దంకివారిపాలెంలోని 12 మందికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించడం జరిగింది.

గుడ్డికాయలంక గ్రామ ఆడపడుచులు 50 మందికి గ్యాస్ స్టౌలు పంపిణీ చేయబడ్డాయి.

గుడ్డికాయలంకలోని శ్రీ కోటేశ్వర హిందూ ఎయిడెడ్ పాఠశాలలో చదివే 271 మంది విద్యార్థులకు ఉచితంగా ఒక్కొక్కరికి 2 జతల చొప్పున స్కూలు యూనిఫారమ్‌లు అందివ్వడం జరిగింది.

**తృతీయ కార్యక్రమం :**

ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 14-1-2004న తృతీయ కార్యక్రమాన్ని కోనేటిపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. తృతీయ కార్యక్రమంలో....

కోనేటి పురం ఆడపడుచులు - 40 మందికి, పడమటిపాలెం ఆడపడుచులు - 15 మందికి, సూరేపల్లి ఆడపడుచులు - 15 మందికి,



తాతావారిపాలెం ఆడపడుచులు - 18 మందికి, మొత్తం88 మందికి వంట గ్యాస్ కనెక్షన్స్ అందివ్వడం జరిగింది.

కోనేటిపురం పాఠశాలలోని 28 మంది సూరేపల్లి ఎల్ఇ పాఠశాలలోని 27 మంది సూరేపల్లి హెచ్ఇ పాఠశాలలోని 57 మందికి, తాతావారిపాలెం పాఠశాలలోని 36 మంది విద్యార్థులకు మొత్తం 148 మందికి ఉచితంగా రెండేసి జతల స్కూల్ యూనిఫారమ్‌లు అందివ్వడం జరిగింది.

ట్రస్ట్ ట్రెజరర్ శ్రీమతి డా॥ ఊడా శైలజ 200 మంది వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు.

**ఇప్పటి వరకూ 206 మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్స్, 123 కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఆర్థిక సహకారంతో పాటు 671 మంది విద్యార్థులకు స్కూలు యూనిఫారమ్‌లు, 450 మంది వృద్ధులకు దుప్పట్లు ఉచితంగా అందివ్వడం జరిగింది.**

**ట్రస్ట్ సేవా కార్యక్రమాల ద్వారా 1 సం॥ కాలంలో వివిధ రూపాలలో 7 గ్రామాలలోని 1450 కుటుంబాలకు సహాయాన్ని అందివ్వడం జరిగింది. ఇది ట్రస్ట్ కార్యక్రమాల సంక్షిప్త స్వరూపం.**

## ట్రస్ట్ కుటుంబం

| | |
|---|---|
| పడమటి పద్మ | ఛైర్మన్ |
| పడమటి సుందరకుమార్, I.A.S. | వైస్ ఛైర్మన్ |
| పేరం జయశీలరావు, M.Com., M.Phil. | సెక్రటరీ |
| డా॥ ఊడా శైలజ, B.D.S., | ట్రెజరర్ |
| డా॥ ఊడా మురళీ మోహనరావు, M.D.(Gen) | సభ్యులు |
| పడమటి శోభన కుమార్, M.S. (Comp.) M.B.A.(USA) | సభ్యులు |
| పడమటి సరస్వతి, M.S. (Comp.) (USA) | సభ్యులు |
| పడమటి నాగేంద్రరావు | సభ్యులు |
| పడమటి దేవసేనమ్మ | సభ్యులు |

## పవిత్రత : ట్రస్ట్ పవిత్ర లక్ష్యం

లాభ నష్టాలకు అతీతంగా నిజాయితీతో కూడిన నిస్వార్థ సేవను అందించడం. పల్లె ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ పేదలను ప్రేమతో ఆదరించి వారి మనుగడను ఆనందదాయకంగా మార్చడం.

పద్మాసుందర శోభన సేవా ట్రస్ట్ సేవల సన్నిధి, పేదల పెన్నిధి. ఇది పార్టీలకు, వర్గాలకు అత్యంత దూరం. నిస్వార్థ సేవకు అత్యంత సన్నిహితం.

# ట్రస్ట్ ఆశయాలు

పద్మా సుందర శోభన సేవా ట్రస్ట్ తన బృహత్తర ప్రణాళికలో భాగంగా ఈ క్రింది ఆశయాలతో ముందుకు కదులుతోంది.

1) అక్షరాస్యత, విద్య, ఆటలు, ఆరోగ్య సంరక్షణ మొదలైన సమాజ పురోగతికి దోహదపడే కార్యక్రమాలను చేపట్టి, ప్రోత్సహించి సహాయం చెయ్యడం.

2) వివిధ విద్యా, సాంస్కృతిక, వ్యవసాయాది రంగాలలో పరిణతి సాధించిన నిష్ణాతులని పురస్కరించడం.

3) భారతీయ సంస్కృతీ, వైభవానికి సంబంధించిన సంగీతం, నాట్యం, నాటకం, జానపద, గిరిజన కళా సంప్రదాయాలని ప్రోత్సహించడం.

4) బడుగు బలహీన వర్గాలకి చెందిన నిరుపేదలకు ఆరోగ్య రక్షణ కేంద్రాలను పల్లెలలోను, పట్టణాలలోను స్థాపించడం.

5) బడుగు బలహీన వర్గాల పేదల ఆరోగ్య స్థితిని మెరుగు పర్చుటకు మెడికల్ క్యాంపులను నిర్వహించడం.

6) పల్లెటూళ్ళలోని పేద ప్రజల ప్రయోజనం కోసం వివిధ స్థాయిలలో విద్యాసంస్థలు, గ్రంథాలయాలు స్థాపించడం.

7) వృద్ధులకి విశ్రాంతి ఆశ్రమాలు, అనాథ స్త్రీలకు, బాలలకు శరణాలయాలను స్థాపించడం.

8) నిరుద్యోగ యువతకు శిక్షణనిచ్చే వృత్తి విద్యా సంస్థలను స్థాపించడం.

9) పల్లెలలో, పట్టణాలలో ప్రతిభావంతులైన పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తగిన ఉపకార వేతనాలు ఏర్పరచడం.

Ph: 08648-276370

**పద్మా సుందర శోభన సేవా ట్రస్ట్**

పడమటిపాలెం - 522 256

H/o కోనేటిపురం, భట్టిప్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర., ఇండియా

www.http : www.padamati.com/pssc

email : pssst@padamati.com

Sree Lakshmi Press, Gnt-2 Ph: 2230643